మల్లన్న ఆలయంలో భక్తుల సందడి

కమాన్‌పూర్ : పట్నాలు వేస్తున్న భక్తులు

కమాన్‌పూర్, జనవరి 14: జూలపల్లి శివారులోని మల్లికార్జున స్వామి ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. వివిధ గ్రామాలతో పాటు సుదూర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆలయంలో పట్నాలు వేసి బోనాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. శివసత్తుల పూనకాలు, మల్లన్న నామస్మరణతో ఆలయం మార్మోగింది.

మల్లన్నకు బోనాలు

మంథని, జనవరి 14: పట్టణంలోని భగత్‌నగర్ శ్రీ చెన్న పర్వతాల మల్లన్న స్వామి ఆలయం భక్తుల తాకిడితో సందడిగా మారింది. భక్తులు స్వామి వారికి పట్నాలు వేశారు. బోనాలు సమర్పించి మొక్కులు చెల్లిం చుకున్నారు.

వీకేపీ గని పని స్థలాలను మ్యాప్‌ద్వారా పరిశీలిస్తున్న డైరెక్టర్

వీకేపీ గని సందర్శన

యైటింక్లయిన్ కాలనీ, జనవరి 14: సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియాలోని వకీలుపల్లి గనిని సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎన్‌వీకే శ్రీనివాస్ సందర్శించారు. ఆదివారం వీకేపీ గనిని ఏరియా జీఎం ఎల్‌వీ సూర్యనారాయణతో కలిసి గని మ్యాప్, పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా పని స్థలాలను పరిశీలించారు. గని జీవిత కాలం పెంచుకునేలా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని డైరెక్టర్ అధికారులకు సూచించారు. గనిలోని కంటిన్యూస్ మైనర్, ఎల్‌హెచ్‌డీ యంత్రాల ద్వారా ఉత్పత్తి పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఓసీపీ-3 ఫేజ్-2లో ఓబీ తొలగించే కాంట్రాక్టర్లతో మాట్లాడారు. బొగ్గు అవసరాల దృష్ట్యా ఉత్పత్తికి అంతరాయం లేకుండా చూడాలన్నారు. వ్యూపాయింట్ ద్వారా ప్రాజెక్టులో జరుగుతున్న పనులను పరిశీలించారు. రాబోయే రెండు నెలల కాలంలో వార్షిక ఉత్పత్తి లక్ష్యాల సాధనకు ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పీవో మధుసూధన్, వీకేపీ గని ఏజెంట్ బచ్చరవీందర్, డీజీఎం(సి) ధనుంజయ, మేనేజర్ పీ. రవికిరణ్, ఎస్ఎస్ఓ షరీఫ్ మహమ్మద్, సేఫ్టి అధికారి రాంకుమార్, సర్వే అధికారి అప్సర్‌పాషా పాల్గొన్నారు.

17న నీరుకుళ్లలో వేలం

సుల్తానాబాద్‌రూరల్,జనవరి 14: నీరుకుళ్ల మానేటి రంగనాయక స్వామి ఆలయ ఆవరణలో నీరుకుళ్ల-వేగురుపల్లి గ్రామాల ఆధ్వర్యంలో జరిగే సమక్క-సారలమ్మ జాతరలో దుకాణాల ఏర్పాటుకు ఈ నెల 17న ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం ఉంటుందని ఈఓ శంకరయ్య ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫిబవరి 21 నుంచి 24 వరకు జాతర ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తి గల వారు ఈ అవకాశాన్ని స్వదినియోగం చేసుకోవాలని కోరారు.

ధర్మారం : కల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

ఫర్టిలైజర్‌సిటీ : ఆశీర్వచన తీసుకుంటున్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ దంపతులు

వైభవంగా గోదాదేవి కల్యాణోత్సవం

మంథని, జనవరి 14: ధనుర్మాసాన్ని పురస్కరించుకొని జిల్లాలోని పలు ఆలయాల్లో గోదారంగనాయకుల స్వామి కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. మంథని శ్రీ లక్ష్మీనారాయణస్వామి ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కల్యాణ వేదికపై శ్రీ గోదారంగ నాయకస్వామి ఉత్సవ మూర్తులకు వేదోక్తంగా ఆలయ ప్రధాన అర్చకుడు ప్రసాదాచార్యుల ఆధ్వర్యంలో వేద పండితులు కల్యాణ క్రతువును నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కానుకలు సమర్పించుకున్నారు. అంతకు ముందు ఆలయంలోని శ్రీ లక్ష్మీ-నారాయణస్వామి, శ్రీ గోదా-రంగనాయకుల స్వాములకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో రావడంతో ఆలయ ప్రాంగణమంతా నారాయణ స్మరణతో మారుమోగింది.

రామగిరి : స్వామివారి కల్యాణ వేడుకను తిలకిస్తున్న భక్తులు

కమాన్‌పూర్‌లో..

కమాన్‌పూర్, జనవరి 14: మండల కేంద్రంలోని వేణుగోపాల స్వామి ఆలయ ఆవరణలో గోదా రంగనాథ స్వామి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా కల్యాణ వేదికపైకి తీసుకువచ్చారు. వేద పండితులు వరప్రసాద చార్యులు, సముద్రాల వేణుగోపాల చార్యులు, శ్రీనివాసాచార్యులు, రామానుజం కల్యాణోత్సవం జరిపించారు. అనంతరం పూలమాలలతో వానమయూరం నృత్యాలు చేశారు.

ధర్మారంలో..

ధర్మారం,జనవరి14: ధర్మారంలోని శ్రీ రామాలయంలో గోదా రంగనాథుల కల్యాణోత్సవం కనుల పండువగా జరిగింది. నెల రోజుల పాటు ఆలయంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పూస్కూరు పద్మజ ఆధ్వర్యంలో ధనుర్మాసోత్సవాలు నిర్వహించారు. కల్యాణోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భక్తులకు అన్నదానం చేశారు. సర్పంచ్ పూస్కూరు జితేందర్‌రావు, వైస్ ఎంపీపీ మేడవేని తిరుపతి, ఆలయ ధర్మకర్తలు పాల్గొన్నారు.

జూలపల్లి మండలంలో..

జూలపల్లి, జనవరి 14 : జూలపల్లి శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో గోదారంగనాథ స్వామి కల్యాణోత్సవం నిర్వహించారు. కుమ్మరికుంటలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో గోమాతకు ప్రత్యేక పూజలు చేశారు. ఇక్కడ సర్పంచులు దారబోయిన నరసింహం, మేచినేని సంతోష్ రావు, ఎంపీటీసీలు దండె వెంకటేశం, తమ్మడవేని మల్లేశం, సింగిల్ విండో చైర్మన్ కొంజర్ల వెంకటయ్య, ఉప సర్పంచులు కొప్పుల మహేశ్, కొత్త మల్లేశం, నాయకులు గొట్టెముక్కుల సురేశ్‌రెడ్డి, కామ రాజు, నాడెం మల్లారెడ్డి పాల్గొన్నారు.

సుల్తానాబాద్ మండలంలో..

సుల్తానాబాద్ రూరల్, జనవరి 14: ఐతరాజ్‌పల్లి సీతారామచంద్రస్వామి, భూపతిపూర్ వేంకటేశ్వర స్వామి ఆలయంతో పాటు పలు గ్రామాల్లో గోదారంగనాథ స్వామి కల్యాణోత్సవం జరిపించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే

పెద్దపల్లి కమాన్, జనవరి 14 : జిల్లా కేంద్రంలోని రామాలయం, శ్రీగోదా లక్ష్మీ సమేత వేంకటేశ్వర స్వామి ఆలయాల్లో నిర్వహించిన కల్యాణ మహోత్సవ కార్యక్రమాలకు ఎమ్మెల్యే సీహెచ్ విజయరమణారావు హాజరయ్యారు. ఆయన వెంట కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

రత్నాపూర్‌లో..

రామగిరి, జనవరి 14: రత్నాపూర్ కోదండ రామాలయంలో గోదాదేవి రంగనాథ స్వామి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. భోగి సందర్భంగా పూజారులు సౌమిత్రి మురళీచార్యులు, కృష్ణమాచార్యులు ఘనంగా పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. లద్నాపూర్ గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేతంగా గోదాదేవికి రంగనాథ స్వామి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ప్రజలు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లో..

జ్యోతినగర్, జనవరి 14: ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లోని వేంకటేశ్వరాలయంలో శ్రీ గోదాదేవి రంగనాథుల స్వామి తిరు కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి కల్యాణంను తిలకించారు. ఇక్కడ అర్చకులు వానమామలై రామాచార్యులు, వంశీకృష్ణ, డింగిరి జయేంద్ర, అభిరామచార్యులు, భరద్వాజ్, పాపిట్ల రాజనరేంద్ర శర్మ, విష్ణు సహస్రనామ సమితి, హరిహరి దేవాలయ కమిటీ సభ్యులు ఉన్నారు. భీమునిపట్నం చిలుకలయ్యగుడిలో అర్చకుడు లక్ష్మణాచార్యులు గోదాదేవి రంగనాథుల కళ్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.

ఎమ్మెల్యే దంపతుల పూజలు

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 14: పట్టణంలోని గంగా నగర్ రంగనాయకస్వామి దేవాలయంలో నిర్వహించిన స్వామివారి కల్యాణ మహోత్సవానికి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ దంపతులు, కాంగ్రెస్ నాయకుడు గడ్డం వంశీకృష్ణ హాజరై పూజలు చేశారు. ఇక్కడ మల్లికార్జున్, బల్మూరి అమరేందర్ రావు, దీపక్, మధు, విజయ్ ఉన్నారు.

కాకర్లపల్లిలో పెద్దమ్మ బోనాలు

బోనాలతో ర్యాలీగా వస్తున్న మహిళలు

మంథని రూరల్, జనవరి 14: కాకర్లపల్లిలో ఆదివారం పెద్దమ్మ తల్లి బోనాలను నిర్వహించారు. యాదవులంతా డోలు కళాకారులతో ప్రత్యేక ప్రదర్శన నిర్వహించారు. బోనాల సందర్భంగా సందడి వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు కన్నెబోయిన కుమారస్వామి, ఓదెలు, కొమురయ్య, వెంకటేశ్, కత్తయ్య, భక్తులు పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్‌లో పోచమ్మ బోనాలు

బోనాలతో ర్యాలీగా వస్తున్న మహిళలు

కాల్వశ్రీరాంపూర్, జనవరి14: మండల కేంద్రంలో ముదిరాజ్ కులస్తులు పోచమ్మ బోనాలు చేశారు. ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రానవేన శ్రీని వాస్, ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, ప్రధాన కార్యదర్శి చిలు వేరు శ్రీనివాస్, కోశాధికారి రానవేన క్రాంతి, సభ్యులు చెప్పాల శ్రీనివాస్ ,రానవేన రమేశ్, అక్కల రవి, బంగారి శ్రీనివాస్, బండారి ఓదెలు, మహిళలు పాల్గొన్నారు.

జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపిక

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 14: ఈ నెల 14 నుంచి 20వరకు హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న జాతీయ సమైక్యత శిబిరానికి గోదావరిఖనిలోని యూనివర్సిటీ పీజీ కళాశాల విద్యార్థి కళ్యాణం దినేశ్ వలంటీర్‌గా ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ రమాకాంత్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ యువజన కార్యకలాపాలు, క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఎంఎల్‌ఆర్ ఇన్‌స్ట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో నిర్వహిస్తున్న ఈ శిక్షణ శిబిరానికి దినేశ్ రాష్ట్రం నుంచి వలంటీర్‌గా ప్రాతినిధ్యం వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థిని ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకులు డాక్టర్ సురేశ్‌కుమార్, డాక్టర్ రమేశ్‌రెడ్డి, డాక్టర్ రవి, సావిత్రి, అజయ్, యాదయ్య, సల్మాసుల్తానా, అజీజ్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ వై ప్రసాద్, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ మనోహర్ అభినందించారు.

ఆర్ఎఫ్‌సీఎల్ స్థలాలు కబ్జాకు యత్నం

- అక్రమ కట్టడాలను కూల్చిన రక్షణ సిబ్బంది

ఆర్ఎఫ్‌సీఎల్ స్థలంలో అక్రమంగా చేపట్టిన నిర్మాణం

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 14: రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని ఆర్ఎఫ్‌సీఎల్ కర్మాగారానికి చెందిన శాంతినగర్‌లోని యాష్ పాండ్ స్థలంలో ఆదివారం తెల్లవారుజామున 200 గజాల స్థలం కబ్జాకు గురైంది. ఓ పార్టీ నాయకుడు రాత్రి వేళలో గుట్టు చప్పుడు కాకుండా ప్రహరీ నిర్మించి గేటు పెట్టాడు. ఆదివారం తెల్లవారుజామున సమాచారం అందుకున్న ఆర్ఎఫ్‌సీఎల్ అధికారులు రక్షణ సిబ్బందికి తెలుపడంతో వారు అక్రమ నిర్మాణాన్ని కూల్చివేశారు. ఆర్ఎఫ్‌సీఎల్ నిర్మాణానికి నాడు 8 రెవెన్యూ గ్రామాలకు చెందిన 1284 ఎకరాలను ఇచ్చారు. ఇందులో యాష్‌పాండ్ స్థలం నేడు వినియోగంలో లేక పోవడంతో అక్రమార్కులు కబ్జాలకు పాల్పడుతున్నారు. అధికారులు వైఖరితోనే కబ్జాల పరంపర కొనసాగుతుందనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టి సారించక పోతే విలువైన ప్రభుత్వ భూములు మరింతగా కబ్జాకు గురయ్యే ప్రమాదం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.

ఐఎఫ్‌టీయూ నిరసన

నిరసన తెలుపుతున్న ఐఎఫ్‌టీయూ నాయకులు

గోదావరిఖని, జనవరి 14: రామగుం డం ఏరియా మోటార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గోదావరిఖని లేబర్ కోర్టు వద్ద పైలాన్ చౌక్ వద్ద నల్ల జెండాలతో నిరసన చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 106/2 చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ దేశ వ్యాప్తంగా జరుగుతున్న డ్రైవర్ల సమ్మెకు సంఘీభావం తెలిపారు.యూనియన్ అధ్యక్షుడు ఈ నరేశ్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చిన కఠిన చట్టాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ చట్టం ప్రకారం ప్రమాదాలు జరిగితే డ్రైవర్ల కు పదేళ్ల జైలు శిక్ష తోపాటు రూ.7లక్షల జరిమానా విధిస్తూ తీసుకున్న నిర్ణయం మోటార్ రంగ కార్మికులకు గుదిబండగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు ఐ కృష్ణ, మల్లేశ్, బాబు మొండయ్య, యూ సుఫ్, సాంబయ్య, రవికుమార్, కలీం, అఖిల్,తాజ్ ఖాన్, అనిల్, గఫూర్, రాజు, రవి, మహిపాల్, విక్రమ్ ఉన్నారు

చెక్కు అందజేత

గోదావరిఖని, జనవరి 14: రామగుండం నగర పాలక సంస్థ పారిశుధ్య విభాగంలో పని చేసే కాకతీయ నగర్‌కు చెందిన సందీప్‌కుమార్ అనే కార్మికుడు గత సంవత్సరం విద్యుదాఘాతంతో మృతి చెందాడు. ఆయన కుటుంబానికి రూ.5లక్షల సాయం మంజూరు కాగా, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదివారం చెక్కు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాల్వ లింగస్వామి, మహంకాళి స్వామి, పాతపెల్లి ఎల్లయ్య, మారెల్లి రాజిరెడ్డి తదితరులున్నారు.

మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యలు సరికాదు

ముత్తారం, జనవరి 14: ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు బీఆర్ఎస్ ఆర్థిక క్రమశిక్షణ లేని పార్టీ అని వాఖ్యానించడం సకాదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతు పెద్ది కిషన్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టగా, వాటిని ప్రారంభించిన మంత్రి ఇలాంటి వాఖ్యలు చేయడం ఆయన స్థాయికి తగదన్నారు.

లోకో పైలట్ల సమస్యలపై ప్రధానికి లేఖ

జ్యోతినగర్(రామగుండం), జనవరి 14: రైల్వే లోకో పైలట్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రామగుండం రైల్వే లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రామగుండంలో లోకో పైలట్స్ భారత ప్రధాని నరేంద్రమోదీకి లేఖ వ్రాశారు. పైలట్లకు పనిభారం తగ్గించాలని, సెలవు దినాలను పెంచాలని, హైపవర్ కమిటీ సూచనలు రైల్వే బోర్డు అమలు పరుచాలన్నారు. పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలని వారు లేఖలో పేర్కొన్నారు. ఆల్ ఇండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ కేంద్ర కమిటీ పిలుపు మేరకు ఈ లేఖను ప్రధానికి పోస్టు ద్వారా పంపుతున్నట్లు అసోసియేషన్ రామగుండం బ్రాంచ్ సెక్రటరీ సీహెచ్ రవి తెలిపారు. ఇక్కడ లోకో పైలట్స్ రాజ్‌కుమార్, ప్రేమ్ కుమార్, మహేశ్, ప్రశాంత్, పురుషోత్తం, మీనా, మేన ఉన్నారు.

కన్నాలలో రక్తదాన శిబిరం

మంథని రూరల్, జనవరి 14: మండలంలోని కన్నాల గ్రామానికి చెందిన శ్రీ వెంకటేశ్వర యూత్ ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర యూత్‌ను ప్రారంభించి ఐదేళ్లు గడిచిన సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయగా ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావు, సర్పంచ్ చిదురాళ్ల మంగ దామోదర్ రెడ్డి ప్రారంభించారు. యువత సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ముందుకు సాగాలన్నారు. 35 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో యూత్ సంఘం అధ్యక్షుడు సంతోష్, ఉపాధ్యక్షుడు కృష్ణకాంత్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా భోగి వేడుకలు

సుల్తానాబాద్ : హరిదాసులకు ధాన్యం దానం చేస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

కోల్‌సిటీ : గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో భోగి వేడుకలో మాజీ ఎమ్మెల్యే చందర్, పార్టీ శ్రేణులు

సుల్తానాబాద్, జనవరి 14 :జిల్లాలో భోగి వేడుకలను వైభవంగా నిర్వహించారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా గాంధీనగర్‌లో హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలతో వైభవంగా భోగి వేడుకలు నిర్వహించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు భోగి వేడుకలను ప్రారంభించారు. వేడుకలు ఏర్పాటు చేసిన ఆదర్శ యూత్ అసోసియేషన్, వార్డు కౌన్సిలర్ అనుమాల అరుణబాపురావు, నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. పాల పొంగు, గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల కీర్తనలు, బోగి మంటల చుట్టూ మహిళలు నృత్యాలు ప్రత్యేక ఆర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో జడ్పీటీసీ మినుపాల స్వరూప ప్రకాశ్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, వైస్ చైర్‌పర్సన్ బిరుదు సమతాకృష్ణ, నాయకులు అంతటి అన్నయ్యగౌడ్, ఉట్ల వరప్రసాద్, పల్ల సురేశ్, మేడి శ్రీనివాస్, వేగోళం అబ్బయ్యగౌడ్, చిలుక సతీశ్, కుమార్ కిషోర్, తుమ్మ రాజ్‌కుమార్ ఉన్నారు.

సుల్తానాబాద్ : గంగిరెద్దు విన్యాసాలను తిలకిస్తున్న ప్రజలు

మంథని/కమాన్‌పూర్, జనవరి 14: భోగి వేడుకలు మంథ ని డివిజన్‌లో వైభవంగా నిర్వహించుకున్నారు. కూడళ్లలో భోగి మంటలు వేశారు. పలు గ్రామాల్లో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. గంగిరెద్దుల విన్యాసాలు, పతంగులను ఎగురవేస్తూ చిన్నారులు ఎంజాయ్ చేశారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..

కోల్‌సిటీ, జనవరి 14: గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భోగి మంటలు వేశారు. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, పలువురు కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గంగిరెద్దుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. 33వ డివిజన్ ఫైవింక్లయిన్ ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ ఆధ్వర్యంలో భోగి మంటలు వేశారు. ఇక తెల్లవారు జామున మహిళలు, యువతులు తమ లోగిళ్లను రంగవల్లులతోఅలంకరించారు.

పెద్దబొంకూర్‌లో..

పెద్దపల్లి రూరల్, జనవరి 13: పెద్దబొంకూర్‌లో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మిట్టపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో భోగి మంటలు వేశారు. ఎమ్మెల్యే సీహెచ్ విజయరమణారావును పెద్దపల్లి అఖిల భారత యాదవ మహాసభ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సందనవేన రాజేందర్ యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ నర్సింహస్వామి, శ్రీనివాస్, మురళీధర్ స్వామి, దామెర కుంట శ్రీనివాస్, కారుపాకల జంపయ్య, తమ్మడ బోయిన ఓదెలు యాదవ్, వేముల సురేష్, కలవేన రవి, బొంగానపి వెంకటేష్, నాగరాజు, రమేష్, లింగయ్య, కొమ్ము సంపత్ యాదవ్, గట్టయ్యయాదవ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు

ధర్మారం,జనవరి14: జాతీయ యువజన వార్షికోత్సవాల్లో భాగంగా నెహ్రూ యువకేంద్ర వలంటీర్ రేషవేని సాగర్ ఆధ్వర్యంలో నాయకంపల్లిలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీలకు హాజరైన ధర్మారం ఎస్ఐ-2 అశ్విని న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్యామల-రవి,మాజీ సర్పంచ్ శెనవేని జ్యోతి-రవి, యువజన సంఘాల నాయకుడు తొర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఛత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో

కమాన్‌పూర్, జనవరి 14: పుష్పాల తిరు పతి జయంతి సందర్భంగాఛత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో మల్యాల రాజేశ్ అంగడి బజారులో ముగ్గుల పోటీలు నిర్వ హించారు. విజేతలతో పాటు కన్సోలేషన్ బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో యువసేన వ్యవస్థాపకుడు జంగపల్లి శ్రీనివాస్, అధ్యక్షులు సతీశ్, కొమ్ము శ్రీనివాస్, మల్యాల శేఖర్, కమ్మగోని అనిల్, ప్రశాంత్, మేకల శ్రీనివాస్, అభిలాష్, నరేశ్, కొండపర్తి వినీత్, శ్రీధర్, రంగు సత్యనారాయణ, గాండ్ల మోహన్, తిరుపతి, మచ్చగిరి రాము, జంగపల్లి అజయ్, అరుణ్, చిప్పకుర్తి సతీశ్ పాల్గొన్నారు.

విలేజ్ రామగుండంలో..

జ్యోతినగర్(రామగుండం), జనవరి 14: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆదివారం విలేజ్ రామగుండంలో మహిళలకు ముగ్గల పోటీలు జరిగాయి. ఈ పోటీలకు పాలకుర్తి జడ్పీటీసీ, బీజేపీ నాయకురాలు కందుల సంధ్యారాణి హాజరై విజేత ముగ్గులకు బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి శైలజ, ద్వితీ య బహుమతి ఎన్ లత, తృతీయ బహుమతి మౌనిక గెలుచుకున్నారు. హర్కార గంగాధర్ రావు, సుదర్శన్‌రావు, పొరండ్ల గణపతి, రామాచారి, కోట తిరుమల, మనోహర, లత, సావిత్రి, రజిత, రమాదేవి, లక్ష్మీ ఉన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

సుల్తానాబాద్‌రూరల్,జనవరి 14:క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. రేగడిమద్దికుంట ప్రభుత్వ పాఠశాల ఆవరణలో గ్రామానికి చెందిన సాయికిరణ్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు, మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు ఎమ్మెల్యే విజయరమణరావు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ స్వరూప, సింగిల్ విండో చైర్మన్లు మహిపాల్‌రెడ్డి, శ్రీనివాస్, ఎంపీటీసీ రాజమణి, నాయకులు ప్రకాశ్‌రావు, దామోదర్‌రావు, రాజిరెడ్డి, సతీశ్‌తో పాటు తదితరులు ఉన్నారు.

ఆటలకు ప్రాధాన్యమివ్వాలి

సుల్తానాబాద్, జనవరి 14 : యువత క్రీడలకు ప్రాధాన్యమివ్వాలని సుల్తానాబాద్ సీఐ జగదీశ్ అన్నారు. పోలీసుల ఆధ్వర్యంలో రెండు రోజులుగా సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. ముగింపు కార్యక్రమంలో సీఐ మాట్లాడారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు పోలీస్‌శాఖ ఎల్లప్పుడు ముందుంటుందన్నారు. సర్కిల్ పరిధిలోని ఏ పోటీలను నిర్వహించిన తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ఈ పోటీల్లో సుల్తానాబాద్‌కు చెందిన బొల్లి సత్యం, ఇక్బాల్ ప్రథమ స్థానంలో నిలువగా, ద్వితీయ స్థానంలో సీఐ జగదీష్, అజయ్ నిలిచారు, తృతీయ స్థానాన్ని గర్రెపల్లికి చెందిన వెంకట్, వెంకటేశ్ కైవసం చేసుకున్నారు. విజేతలకు జ్ఞాపికలతో పాటు నగదు అందజేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ అయిల రమేష్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, ఎస్సైలు వినీత, వెంకటకృష్ణ, శ్రీనివాస్, శ్రీధర్, నాయకులు అబ్బయ్యగౌడ్, కుమార్ కిషోర్, దూడం రమేష్, అమిరిశెట్టి రాజలింగం ఉన్నారు.

సుల్తానాబాద్ : విజేతలతో సీఐ జగదీశ్

పోతారంలో కబడ్డీ పోటీలు

ముత్తారం, జనవరి 14: ముత్తారం మండలంలోని పోతారం గ్రామంలో సంక్రాతి పండగను పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ నెత్తేట్ల మహేందర్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు నిర్వహించారు. గ్రామంలో మొత్తం 4 జట్లు పాల్గోనగా ప్రథమ బహుమతిగా ఉప్పు హరీష్ టీం గెలుపొందగా 3 వేల రుపాయలు, ద్వీతియ బహుమతిగా ఊట్ల వెంకటేష్ టీం గెలుపొందగా 2 వేల రుపాయలు నగదును సర్పంచ్ నేత్తేట్ల మహేందర్, ఉప సర్పంచ్ తూడూరి నరేందర్, ఆర్గనైజర్ సంగేం వెంకటరాజం అందిచారు. ఇక్కడ క్రీడాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.